మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

అరెస్టులు సమస్యకు పరిష్కారం కాదు

- సీజేపీ నేతల అరెస్టును ఖండించిన వైయస్ జగన్
- ఎన్నికల ప్రక్రియలో లోపాలు సరిదిద్దాలని డిమాండ్
- ముందస్తు చర్యలతోనే మెరుగైన పరిష్కారం సాధ్యమని స్పష్టీకరణ
- ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించాలని సూచన
- వైయస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే



తాడేపల్లి: ఎన్నికల ప్రక్రియలో లోపాలను ప్రశ్నిస్తున్నసీజేపీ నేతలఅరెస్టుపైవైయస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. అరెస్టులతో సమస్యలను పరిష్కరించలేరని, ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దడంపైనే దృష్టి సారించాలని సూచించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని వైయస్ జగన్ పేర్కొన్నారు. సమస్యలు తలెత్తిన తర్వాత అరెస్టులకు పాల్పడటం కంటే ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవడం ద్వారానే మెరుగైన పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియలో లోపాలను గుర్తించి సరిదిద్దడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని బలోపేతం చేయాలని సూచించారు.

వైయస్ జగన్‌కు అభిజిత్ కృతజ్ఞతలు

సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాల అరెస్టులను వ్యతిరేకిస్తూ వైయస్ జగన్ స్పందించడంపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే హర్షం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతల అరెస్టులను ప్రశ్నించినందుకు వైయస్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలియజేశారు.

Main Edition
15 Oct 2026 Page No. 3